# జనగణన -2011

నిర్ణీత కాలంలో క్రమం తప్పకుండా జన సంఖ్యను సేకరించే సంప్రదాయం ఉన్న ప్రపంచంలోని అతి కొద్ది దేశాల్లో భారత దేశం ఒకటి కావడం విశేషం. భాతర జనగణనకు ఎంతో చరిత్ర ఉంది. భారత దేశంలో క్రీస్తు పూర్వం 800 – 600 కాలంలోనే జనగణనకు శ్రీకారం చుట్టారు. ప్రాచీన వేద వాంగ్మయం రుగ్వేదం ఈ విషయాన్ని తెలియజేస్తోంది. క్రీస్తు పూర్వం 321 – 296 కాలంలో కౌటిల్యుడు రాసిన అర్ధ శాస్త్రంలో కూడా పన్నుల వసూలు నిమిత్తం జనగణన అవసరమని పేర్కొన్నాడు.

మొగల్ చక్రవర్తి అక్బర్ పాలనలో కూడా జనాభా లెక్కలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అక్బర్ పాలన నివేదికల్లో జనాభా, పరిశ్రమలు, సంపద ఇంకా ఇతర అనేక అంశాలకు సంబంధించి సంఖ్యాపరమైన వివరాల సేకరణ ఉండేది. ప్రాచీన రోమ్ నాగరికతలో కూడా పన్నులు నిమిత్తం జనాభా లెక్కల సేకరణ జరిగింది. భారత జనాభా లెక్కలను రెండు విభాగాలుగా చూడవచ్చు. అవి. 1. స్వాతంత్ర్య పూర్వ కాలం 2. స్వాతంత్ర్యానంతర కాలం. భారత దేశంలో మొదటి సారిగా 1830లో హెన్రీ వాల్టర్ ఆధ్వర్యంలో ఢాకా నగరానికి సంబంధించి వివరాలను సేకరించారు. నగరంలోని జనాభా, స్త్రీ,పురుషలు, వయసులు, గృహాలు, గృహ సౌకర్యాల వారిగా లెక్కలను పొందుపరచారు.

1941 జనాభా లెక్కల అనంతరం, 1947లో భారత దేశం స్వాతంత్ర్యం పొందింది. యుద్ధానంతరం ఆరోగ్య రంగంలో అభివృద్ధి కార్యక్రమాల రచనకు ఏర్పాటు చేసిన భోర్ కమిటీ, దేశంలో సమగ్రమైన జనగణన అవసరాన్ని సూచిస్తూ ఇందుకు కేంద్ర స్థాయిలో రిజిస్ట్రార్ జనరల్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. స్వతంత్ర భారత దేశంలో మొదటి జనగణన 1951లో జరిగింది. ఇది క్రమానుగుణంగా జరిగిన జనగణనలో ఏడోది. జనగణన సేకరణ కాలం ఆ సంవత్సరంలో ఫిబ్రవరి 9 నుంచి 28 వరకు జరిగింది. 1951 జనగణనలో కేవలం వివిధ అంశాలకు సంబంధించి 14 ప్రశ్నలకు వివరాలు సేకరించగా, ప్రస్తుతం 2011 జనగణనలో 29 ప్రశ్నలకు సంబంధించి వివరాలు సేకరించారు.
భారతదేశ జనాభా వివరాలు క్లుప్తంగా...

### జనాభా

| | | |
|---|---|---|
| జనాభా | : | 1,210,193,422 |
| పురుషులు | : | 623,724,248 |
| మహిళలు | : | 586,469,174 |

### దశాబ్ద జనాభా వృద్ధి 2001–11

| | | మొత్తం జనాభా | శాతం |
|---|---|---|---|
| జనాభా | : | 18,14,55,986 | 17.64 |
| పురుషులు | : | 9,15,01,158 | 17.19 |
| మహిళలు | : | 8,99,54,828 | 18.12 |

| | |
|---|---|
| జనసాంద్రత(చ,కి,మీ,లకు) | 382 |
| లింగనిష్పత్తి (ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళలు) | 940 |

### 0–6 మధ్య వయసు ఉన్న జనాభా

| | మొత్తం జనాభా | శాతం |
|---|---|---|
| జనాభా | 15,87,89,287 | 13.12 |
| పురుషులు | 8,29,52,135 | 13.30 |
| మహిళలు | 7,58,37,152 | 12.93 |

### అక్షరాస్యులు

| | మొత్తం జనాభా | అక్షరాస్యత శాతం |
|---|---|---|
| జనాభా | 77,84,54,120 | 74.04 |
| పురుషులు | 44,42,03,762 | 82.14 |
| మహిళలు | 33,42,50,358 | 65.46 |

## అక్షరాస్యులు – అక్షరాస్యత శాతం

| | అక్షరాస్యులు (మి.లలో) | పురుషులు (మి.లలో) | స్త్రీలు (మి.లలో) | అక్షరాస్యతా శాతం | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|---|---|---|
| భారత్ | 778.4 | 444.2 | 334.2 | 74.04 | 82.14 | 65.46 |
| అండమాన్ నికోబార్ | 0.293 | 0.164 | 0.129 | 86.27 | 90.11 | 81.84 |
| ఆంధ్రప్రదేశ్ | 51.4 | 28.7 | 22.7 | 67.66 | 75.56 | 59.74 |
| అరుణాచల్ | 0.789 | 0.454 | 0.335 | 66.95 | 73.69 | 59.57 |
| అసోం | 19.5 | 10.7 | 8.7 | 73.18 | 78.81 | 67.27 |
| బీహార్ | 54.4 | 32.7 | 21.7 | 63.82 | 73.39 | 53.33 |
| చండీగఢ్ | 0.809 | 0.468 | 0.341 | 86.43 | 90.54 | 81.38 |
| ఛత్తీస్‌గఢ్ | 15.6 | 8.9 | 6.6 | 71.04 | 81.45 | 60.59 |
| దాద్రా,నాగర్ హవేలి | 0.228 | 0.144 | 0.83 | 77.65 | 86.46 | 65.93 |
| డయ్యూ డామన్ | 0.188 | 0.124 | 0.64 | 87.07 | 91.48 | 79.59 |
| గోవా | 1.1 | 0.6 | 0.5 | 87.40 | 92.81 | 81.84 |
| గుజరాత్ | 41.9 | 23.9 | 17.9 | 79.31 | 87.23 | 70.73 |
| హర్యానా | 16.9 | 9.9 | 6.9 | 76.64 | 85.38 | 66.77 |
| హిమాచల్ ప్రదేశ్ | 5.1 | 2.8 | 2.3 | 83.78 | 90.83 | 76.60 |
| జమ్మూ–కాశ్మీర్ | 7.2 | 4.3 | 2.8 | 68.74 | 78.26 | 58.01 |
| జార్ఖండ్ | 18,7 | 11.1 | 7.6 | 67.63 | 78.45 | 56.21 |
| కర్ణాటక | 41.0 | 22.8 | 18.2 | 75.60 | 82.85 | 68.13 |

SAKSHI

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కేరళ | 28.2 | 13.7 | 14.5 | 93.91 | 96.02 | 91.98 |
| లక్షద్వీప్ | 0.52 | 0.28 | 0.24 | 92.28 | 96.11 | 88.25 |
| మధ్య ప్రదేశ్ | 43.08 | 25.8 | 17.9 | 70.63 | 80.53 | 60.02 |
| మహారాష్ట్ర | 82.5 | 46.3 | 36.2 | 82.91 | 89.82 | 75.48 |
| మణిపూర్ | 1.9 | 1.2 | 0.8 | 79.85 | 86.49 | 73.17 |
| మేఘాలయ | 1.8 | 0.9 | 0.9 | 75.48 | 77.17 | 73.78 |
| మిజోరాం | 0.847 | 0.438 | 0.408 | 91.58 | 93.72 | 89.40 |
| నాగాలాండ్ | 1.357 | 0.731 | 0.625 | 80.11 | 83.29 | 76.69 |
| ఢిల్లీ | 12.7 | 7.2 | 5.5 | 86.34 | 91.03 | 80.93 |
| ఒడిశా | 27.1 | 15.3 | 11.8 | 73.45 | 82.40 | 64.36 |
| పాండిచ్చేరి | 0.966 | 0.502 | 0.464 | 86.55 | 92.12 | 81.22 |
| పంజాబ్ | 18.9 | 10.6 | 8.3 | 76.68 | 81.48 | 71.34 |
| రాజస్థాన్ | 38.9 | 24.2 | 14.7 | 67.06 | 80.51 | 52.66 |
| సిక్కిం | 0.449 | 0.253 | 0.195 | 82.20 | 87.29 | 76.43 |
| తమిళనాడు | 52.4 | 28.3 | 24.1 | 80.33 | 86.81 | 73.86 |
| త్రిపుర | 2.8 | 1.5 | 1.3 | 87.75 | 92.18 | 83.15 |
| ఉత్తర ప్రదేశ్ | 118.4 | 70.5 | 47.9 | 69.72 | 79.24 | 59.26 |
| ఉత్తరాఖండ్ | 6.9 | 3.8 | 3.1 | 79.63 | 88.33 | 70.70 |
| పశ్చిమ బెంగాల్ | 62.6 | 34.5 | 28.1 | 77.08 | 82.67 | 71.16 |

## రాష్ట్రాలు ర్యాంకులు (2011లెక్కల ప్రకారం)

| జనాభా పరంగా | విస్తీర్ణ పరంగా |
|---|---|
| 1. ఉత్తర ప్రదేశ్ | రాజస్థాన్ |
| 2. మహారాష్ట్ర | మధ్య ప్రదేశ్ |
| 3. బీహార్ | మహారాష్ట్ర |
| 4. పశ్చిమ బెంగాల్ | ఆంధ్ర ప్రదేశ్ |
| 5. ఆంధ్ర ప్రదేశ్ | ఉత్తర ప్రదేశ్ |
| 6. మధ్య ప్రదేశ్ | జమ్ము-కాశ్మీర్ |
| 7. తమిళనాడు | గుజరాత్ |
| 8. రాజస్థాన్ | కర్ణాటక |
| 9. కర్ణాటక | ఒరిస్సా |
| 10. గుజరాత్ | చత్తీస్‌గఢ్ |

SAKSHI

| | | |
|---|---|---|
| 11. | ఒడిసా | తమిళనాడు |
| 12. | కేరళ | బీహార్ |
| 13. | జార్ఖండ్ | పశ్చిమ బెంగాల్ |
| 14. | అసోం | అరుణాచల్ ప్రదేశ్ |
| 15. | పంజాబ్ | జార్ఖండ్ |
| 16. | చత్తీస్‌గఢ్ | అసోం |
| 17. | హర్యానా | హిమాచల్ ప్రదేశ్ |
| 18. | ఢిల్లీ | ఉత్తరాంచల్ |
| 19. | జమ్ము-కాశ్మీర్ | పంజాబ్ |
| 20. | ఉత్తరాఖండ్ | ఝార్యానా |
| 21. | హిమాచల్ ప్రదేశ్ | కేరళ |
| 22. | త్రిపుర | మేఘాలయ |
| 23. | మేఘాలయ | మణిపూర్ |
| 24. | మణిపూర్ | మిజోరాం |
| 25. | నాగాలాండ్ | నాగాలాండ్ |
| 26. | గోవా | త్రిపుర |
| 27. | అరుణాచల్ ప్రదేశ్ | అండమాన్,నికోబార్ దీవులు |
| 28. | పాండిచ్చేరి | సిక్కిం |
| 29. | చండీగఢ్ | గోవా |
| 30 | మిజోరాం | ఢిల్లీ |
| 31. | సిక్కిం | పాండిచ్చేరి |
| 32. | అండమాన్,నికోబార్ | దాద్రా,నాగర్ హవేలి |
| 33. | దాద్రా,నాగర్‌హవేలీ | ఛండీగఢ్ |
| 34. | డామన్,డయ్యూ | డామన్,డయ్యూ |
| 35. | లక్షద్వీప్ | లక్షద్వీప్ |

## రాష్ట్రాలు- ర్యాంకులు

| | జనసాంద్రత పరంగా | అక్షరాస్యత పరంగా |
|---|---|---|
| 1. | ఢిల్లీ | కేరళ |
| 2. | చండీగఢ్ | లక్షద్వీప్ |
| 3. | పాండిచ్చేరి | మిజోరాం |
| 4 | డామన్,డయ్యూ | త్రిపుర |

SAKSHI

| | |
|---|---|
| 5. లక్షద్వీప్ | గోవా |
| 6. బీహార్ | డామన్, డయ్యూ |
| 7. పశ్చిమ బెంగాల్ | పాండిచ్చేరి |
| 8. కేరళ | ఛండీగఢ్ |
| 9. ఉత్తర ప్రదేశ్ | ఢిల్లీ |
| 10. దాద్రానాగర్,హవేలి | అండమాన్,నికోబార్ |
| 11. హర్యానా | హిమాచల్ ప్రదేశ్ |
| 12. తమిళనాడు | మహారాష్ట్ర |
| 13. పంజాబ్ | సిక్కిం |
| 14. జార్ఖండ్ | తమిళనాడు |
| 15. అసోం | నాగాలాండ్ |
| 16. గోవా | మణిపూర్ |
| 17. మహారాష్ట్ర | ఉత్తరాఖండ్ |
| 18. త్రిపుర | గుజరాత్ |
| 19. కర్ణాటక | దాద్రా నాగర్, హవేలి |
| 20. గుజరాత్ | పశ్చిమ బెంగాల్ |
| 21. ఆంధ్రప్రదేశ్ | పంజాబ్ |
| 22. ఒడిసా | హర్యానా |
| 23. మధ్య ప్రదేశ్ | కర్ణాటక |
| 24. రాజస్థాన్ | మేఘాలయా |
| 25. ఉత్తరాఖండ్ | ఒడిషా |
| 26. చత్తీస్‌గఢ్ | అసోం |
| 27. మేఘాలయ | ఛత్తీస్‌గడ్ |
| 28. జమ్ము-కాశ్మీర్ | మధ్యప్రదేశ్ |
| 29. హిమాచల్‌ప్రదేశ్ | ఉత్తరప్రదేశ్ |
| 30. మణిపూర్ | జమ్మూ-కాశ్మీర్ |
| 31. నాగాలాండ్ | ఆంధ్రప్రదేశ్ |
| 32. సిక్కిం | జార్ఖండ్ |
| 33. మిజోరాం | రాజస్థాన్ |
| 34. అండమాన్,నికోబార్ | అరుణాచల్‌ప్రదేశ్ |
| 35. అరుణాచల్ ప్రదేశ్ | బీహార్ |

SAKSHI

రాష్ట్రాలు– ర్యాంకులు

| | షెడ్యూల్డు కులాలు | షెడ్యూల్డు తెగలు |
|---|---|---|
| 1. | ఉత్తర ప్రదేశ్ | మధ్య ప్రదేశ్ |
| 2. | పశ్చిమ బెంగాల్ | మహారాష్ట్ర |
| 3. | బీహార్ | ఒడిషా |
| 4. | ఆంధ్ర ప్రదేశ్ | గుజరాత్ |
| 5. | తమిళనాడు | రాజస్థాన్ |
| 6. | మహారాష్ట్ర | జార్ఖండ్ |
| 7. | రాజస్థాన్ | చత్తీస్‌గఢ్ |
| 8. | మధ్య ప్రదేశ్ | ఆంధ్ర ప్రదేశ్ |
| 9. | కర్ణాటక | పశ్చిమ బెంగాల్ |
| 10. | పంజాబ్ | కర్ణాటక |
| 11. | ఒడిసా | అసోం |
| 12. | హర్యానా | మేఘాలయ |
| 13. | గుజరాత్ | నాగాలాండ్ |
| 14. | జార్ఖండ్ | జమ్ము-కాశ్మీర్ |
| 15. | కేరళ | త్రిపుర |
| 16. | చత్తీస్‌గఢ్ | మిజోరాం |
| 17. | ఢిల్లీ | బీహార్ |
| 18. | అసోం | మణిపూర్ |
| 19. | ఉత్తరాఖండ్ | అరుణాచల్‌ప్రదేశ్ |
| 20. | హిమాచల్ ప్రదేశ్ | తమిళనాడు |
| 21. | జమ్ము-కాశ్మీర్ | కేరళ |
| 22. | త్రిపుర | ఉత్తరాఖండ్ |
| 23. | చత్తీస్‌గఢ్ | హిమాచల్ ప్రదేశ్ |
| 24. | పాండిచ్చేరి | దాద్రా,నాగర్ హవేలి |
| 25. | మణిపూర్ | సిక్కిం |
| 26. | సిక్కిం | ఉత్తర ప్రదేశ్ |
| 27. | గోవా | లక్షద్వీప్ |
| 28. | మేఘాలయా | అండమాన్, నికోబార్ |
| 29. | అరుణాచల్ ప్రదేశ్ | డామన్, డయ్యూ |
| 30. | డామన్, డయ్యూ | గోవా |

SAKSHI

| | | |
|---|---|---|
| 31. | దాద్ర, నగర్ హవేలి | పంజాబ్ |
| 32. | నాగాలాండ్ | చత్తీస్‌గఢ్ |
| 33. | మిజోరాం | హర్యానా |
| 34. | లక్షద్వీప్ | ఢిల్లీ |
| 35. | అండమాన్, నికోబార్ | పాండిచ్చేరి |

## ఆంధ్రప్రదేశ్ జనాభా

### జనాభా

| | |
|---|---|
| జనాభా | 8,46,65,533 |
| పురుషులు | 4,25,09,881 |
| మహిళలు | 4,21,55,652 |

### దశాబ్ద జనాభా వృద్ధి 2001-11

| | మొత్తం జనాభా | శాతం |
|---|---|---|
| జనాభా | 84,55,526 | 11.10 |
| పురుషులు | 39,82,468 | 10.34 |
| మహిళలు | 44,73,058 | 11.87 |

| | |
|---|---|
| జనసాంద్రత(చ,కి,మీ,లకు) | 308 |
| లింగనిష్పత్తి (ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళలు) | 992 |

### 0- 6 మధ్య వయసు ఉన్న జనాభా

| | మొత్తం జనాభా | (మొత్తం జనాభాలో శాతం) |
|---|---|---|
| జనాభా | 86,42,686 | 10.21 |
| పురుషులు | 44,48,330 | 10.46 |
| మహిళలు | 41,94,356 | 9.95 |

### అక్షరాస్యులు

| | మొత్తం జనాభా | అక్షరాస్యత శాతం |
|---|---|---|
| జనాభా | 5,14,38,510 | 67.66 |
| పురుషులు | 2,87,59,782 | 75.56 |
| మహిళలు | 2,26,78,728 | 59.74 |

**ముఖ్యాంశాలు:**

- జనాభా పరంగా భారత దేశం ప్రపంచంలో రెండో పెద్ద దేశం. 134.1 కోట్ల జనాభాతో చైనా మొదటి స్థానంలో ఉంది.

భారత్ జనాభా 121 కోట్లు. జనాభాలో మొదటి 10 పెద్ద దేశాలు 1. చైనా 2. భారత్ 3. అమెరికా (30.8 కోట్లు) 4.ఇండోనేషియా (23.7 కోట్లు) 5. బ్రెజిల్ (19 కోట్లు) 6. పాకిస్థాన్ (18.48 కోట్లు) 7.బంగ్లాదేశ్ (16.4 కోట్లు) 8.నైజీరియా (15.83 కోట్లు) 9.రష్యా ఫెడరేషన్ (14 కోట్లు) 10. జపాన్ (12.8 కోట్లు) .

- ప్రపంచం మొత్తం విస్తీర్ణంలో 2.4 శాతం మాత్రమే ఉన్న భారత దేశం ప్రపంచ జనాభాలో మాత్రం 17.5 శాతం కలిగి ఉంది. ఇందుకు భిన్నంగా అమెరికా ప్రపంచ విస్తీర్ణంలో 7.2 శాతాన్ని, జనాభాలో 4.4 శాతాన్ని కలిగి ఉంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా ఉన్న పది దేశాల్లో బంగ్లాదేశ్ తర్వాత భారత దేశం అత్యధిక జనసాంద్రత కలిగి ఉంది.
- అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్. జపాన్‌ల మొత్తం జనాభా కలిపితే భారత దేశ జనాభాతో సమానంగా ఉండటం విశేషం.
- భారత దేశ జనాభా 2001-2011 దశకంలో 18.1 కోట్లకు పైగా పెరిగింది. అంటే పది సంవత్సరాలో ఈ పెరుగుదల జనాభా పరంగా ఐదో పెద్ద దేశమైన బ్రెజిల్ దేశ జనాభాతో ఇంచుమించు సమానంగా ఉంది.
- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి గమనిస్తే దేశంలో జనాభా వృద్ధి శాతం 2001-2011 దశాబ్దంలో బాగా తక్కువగా నమోదయ్యింది. 3.90 శాతం పాయింట్లు తగ్గి 21.54 శాతం నుంచి 1764 శాతానికి పడిపోయింది.
- 20 కోట్లతో ఉత్తర ప్రదేశ్ అత్యధిక జనాభా గల రాష్ట్రంగా ఉంది. ఇది బ్రెజిల్ జనాభా కంటే ఎక్కువ.
- ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర జనాభాలు కలిపితే (31.2 కోట్లు) అమెరికా జనాభా కంటే ఎక్కువ.
- భారత దేశంలో స్త్రీ పురుష నిష్పత్తి 1971 నుంచి అత్యధికంగా 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలుగా ఉన్నారు. 2001 జనాభా లెక్కల నాటి నుంచి స్త్రీ పురుష నిష్పత్తి 7 పాయింట్లకు పెరిగింది. బీహార్, జమ్మూ-కాశ్మీర్ మినహా మిగతా రాష్ట్రాలన్నింటిలోనూ స్త్రీ పురుష నిష్పత్తి పెరిగింది.
- బాల బాలికల నిష్పత్తి మాత్రం 1961 నుంచి తగ్గుతూ వస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇది బాగా తగ్గి ఎప్పుడూ లేనంతగా 914గా ఉంది.
- ఏడు సంవత్సరాలు అపై వయసున్న మొత్తం జనాభాలో అక్షరాస్యులు 74 శాతంగా ఉన్నారు.
- అక్షరాస్యతా రేటు 2001లో 64.83 శాతం కాగా 2011లో అది 74.04 శాతానికి పెరిగింది. అంటే 9.21 శాతం పెరిగింది.
- 2001లో పురుషులు, స్త్రీల అక్షరాస్యతా శాతం మధ్య ఉన్న తేడా 21.59 గా ఉండగా అది 2011 నాటికి 16.68 శాతానికి తగ్గింది.
- పది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 85 శాతం అక్షరాస్యతను సాధించాయి. అవి కేరళ, లక్షద్వీప్, మిజోరం, త్రిపుర, గోవా, డామన్, డయ్యూ, పుదుచ్చేరి, ఛండీగఢ్, ఢిల్లీ ఎన్‌సీటీ, అండమాన్,నికోబార్ దీవులు.
- 121 కోట్ల మంది భారతీయుల్లో 83.3 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో 37.7 కోట్ల మంది పట్టణాల్లో నివసిస్తున్నారు.
- స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో జనాభా పెరుగుదల శాతం ఎక్కువగా ఉంది. ఇది పట్టణాల్లో 68.84 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 31.16 శాతం ఉంది.
- పట్టణీకరణ స్థాయి 2001లో 27.81 శాతం ఉండగా 2011 జనగణన నాటికి 31.16 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల జనాభా శాతం 72.19 శాతం నుంచి 68.84 శాతానికి తగ్గింది.

- గ్రామీణ ప్రాంతాల జనాభా వృద్ధి శాతం బాగా తగ్గిపోవడం, పట్టణ ప్రాంతాల్లో దాదాపు నిలకడగా ఉండటం, విస్తృత జనాభా వృద్ధి రేటు తగ్గడానికి కారణం.
- గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా జనాభా ఉన్న రాష్ట్రంగా ఉత్తర ప్రదేశ్ నిలిచింది. ఆ రాష్ట్రంలో 15.5 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో అధికంగా నివసించే వారి సంఖ్యలో ముంబాయి అగ్రస్థానంలో ఉంది. ముంబాయి జనాభా 5 కోట్లు.
- దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే జనాభాలో 18.62 శాతం మంది ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే వారిలో 13.48 శాతం మంది మహారాష్ట్రలో ఉన్నారు.

| భారతదేశ జనాభా - ముఖ్యాంశాలు | |
|---|---|
| అత్యధిక జనాభా గల రాష్ట్రం | ఉత్తరప్రదేశ్ |
| అత్యల్ప జనాభా గల రాష్ట్రం | సిక్కిం |
| అత్యధిక జనాభా గల కేంద్రపాలిత ప్రాంతం | ఢిల్లీ |
| అత్యల్ప జనాభా గల కేంద్రపాలిత ప్రాంతం | లక్షద్వీప్ |
| అత్యధిక జనాభా గల జిల్లా | థానే (మహారాష్ట్ర) |
| అత్యల్ప జనాభా గల జిల్లా | దిబాంగ్ వ్యాలీ (అరుణాచల్‌ప్రదేశ్) |
| భారతదేశ జనసాంద్రత | 382 మంది |
| అధిక జనసాంద్రత గల రాష్ట్రం | బీహార్ (1106) |
| అధిక జనసాంద్రత గల కేంద్ర పాలిత ప్రాంతం | ఢిల్లీ (11,320) |
| అధిక జనసాంద్రత గల జిల్లా | ఈశాన్య ఢిల్లీ (37,346) |
| అల్ప జనసాంద్రత గల జిల్లా | దిబాంగ్ వ్యాలీ (అరుణాచల్‌ప్రదేశ్) |
| జాతీయ అక్షరాస్యత | 73 శాతం (పురుషుల అక్షరాస్యత – 81శాతం, స్త్రీలు 64.6 శాతం) |
| అధిక అక్షరాస్యత గల రాష్ట్రం | కేరళ (94 శాతం) |
| అల్ప అక్షరాస్యత గల రాష్ట్రం | బీహార్ (61.8శాతం) |
| జాతీయ లింగ నిష్పత్తి | 1000 మంది పురుషులు : 943 మంది స్త్రీలు |
| లింగ నిష్పత్తిలో స్త్రీలు అధికంగా ఉన్న రాష్ట్రం | కేరళ (1000 : 1084) |
| లింగ నిష్పత్తిలో స్త్రీలు తక్కువగా ఉన్న రాష్ట్రం | హర్యానా (1000 : 879) |
| గ్రామీణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం | హిమాచల్ ప్రదేశ్ (తక్కువ : గోవా) |
| పట్టణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం | గోవా (తక్కువ హిమాచల్ ప్రదేశ్) |
| ఎస్సీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం | ఉత్తరప్రదేశ్ (తక్కువ పంజాబ్) |
| ఎస్టీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం | మధ్యప్రదేశ్ (తక్కువ హర్యానా) |

SAKSHI